




18 వ వసంతంలోకి

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





సోమవారం 2 సెప్టెంబర్ 2024 పేజీలు 8


### వర్షాల నేపథ్యంలో అధికారులు

# అప్రమత్తంగా ఉండాలి

## జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశం

- కలుషిత నీరు, సీవరేజి సమస్యలపై ప్రత్యేక దృష్టి
- హాట్స్పాట్లపై దృష్టి పెట్టాలని ఆదేశం
- రంగంలోకి ఈఆర్టీ బృందాలు
- మ్యాన్హోళ్ల మూతలు తెరవొద్దని ప్రజలకు వినతి
- నగరంలో పర్యటించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి
- క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఈడీ



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాలుగా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఈఆర్టీ బృాఎందాలు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం అధికారులతో కలిసి నగరంలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. డివిజన్ 3 పరిధిలోని మెహదీపట్నం ఎంఎన్ డిసి భవనం వద్ద సీవరేజ్ పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భగా మాట్లాడుతూ.. వర్షాల నేపథ్యంలో సీవరేజి ఓవర్ఫ్లో సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే వర్షాకాల ముందస్తు ప్రణాళికలో భాగంగా మ్యాన్హోళ్ల పూడికతీత పనులు చేపట్టామని, ఇంకా ఎక్కడైనా మ్యాన్హోళ్లు ఉప్పొంగితే వెంటనే పూడికతీత పనులు చేపట్టాలని సూచించారు. మ్యాన్హోళ్ల నుంచి తీసిన వ్యర్థాలను వెంటనే తొలగించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. సీవరేజి తరచూ ఓవర్ఫ్లో అయ్యే ప్రాంతాల పట్ల ప్రత్యేక దృాఎష్టి పెట్టాలని సూచించారు. అనంతరం మణికొండ సెక్రటేరియట్ కాలనీలో నీటి సరఫరా జరుగుతున్న సమయంలోనే బస్తీ పర్యటించారు. తాగునీటి నాణ్యతను పరీక్షించి సంతృాఎప్తి వ్యక్తం చేశారు. ప్రజలను అడిగి నీటి సరఫరా జరుగుతున్న తీరును ఆరా తీశారు.

మిగతా 2లో

# నేడు విద్యా సంస్థలకు సెలవు

## హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఏడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నందున వాతావరణ శాఖ రెడ్ ఆలర్ట్ను జారీ చేసిన నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు,క ళాశాలలు,రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు సెప్టెంబరు,2వ తేది సోమవారం సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు విధిగా ఈ ఆదేశాలను పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. భారీ వర్షాల కారణంగా విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండ ఉండాలనే ఉద్దేశ్యంతో విద్యా సంస్థలకు సోమవారం సెలవును ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# స్వయంగా రంగంలో దిగిన హైడ్రా కమిషనర్ ఏ.వి రంగనాథ్



హైదరాబాద్, సూర్య( సిటీ బ్యూరో ప్రతినిధి): భారీ వర్షాలతో హైదరాబాద్ బెంబేలెత్తుతోంది, ఈ ఈ పరిస్థితుల దృాఎష్ట్యా హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ స్వయంగా రంగంలోకి దిగారు. నగరం అతలాకుతలమౌతోంది. ఎడతెరపి లేకుండా కురుస్తోన్న వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఇళ్లల్లోకి వర్షపు నీరు ప్రవేశించింది. రోడ్లపై భారీగా వర్షపు నీరు చేరుకోవడంతో పలుచోట్ల వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగింది. భారీ వర్షాల ధాటికి అమీర్ పేట్, బేగంపేట్, షేక్పేట్, టోలీచౌకీ, గచ్చిబౌలి, కొండాపూర్, అత్తాపూర్ వంటి ప్రాంతాల్లోని లోతట్టు ప్రదేశాలు జలమయం అయ్యాయి. ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. మురుగునీరు, వరదనీటి పారుదల కాలువల్లో చెత్త పేరుకుపోవ డం వల్ల అవన్నీ కూడా పొంగిపొర్లుతున్నాయి. ఈ పరిస్థితులను దృాఎష్టిలో ఉంచుకుని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆమ్రపాలి.. నగరవాసులకు పలు సూచనలు జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భారీ వర్షాలు కురుస్తాయంటూ వాతావరణ శాఖ హెచ్చరించడం తో, రెడ్ అలెర్ట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రజలు అత్యవసరం ఉంటేనే బయటకు వెళ్లాలని కోరారు. రోడ్లపై నిలిచిన వర్షపునీటిలో పిల్లలు, వృాఎద్ధులు ఒంటరిగా బయటికి వెళ్లకూడదని విజ్ఞప్తి చేశారు ద్విచక్ర వాహనాలను కూడా వినియోగించవద్దని సూచించారు. వర్షపు నీరు వెళ్లిపోవాలనే ఉద్దేశంతో స్థానికులు తమ పరిధిలో ఉన్న మ్యాన్ హోల్స్ తెరవకూడని అన్నారు. ఒకవేళ అవి తెరచి ఉంటే జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలని ఆమ్రపాలి విజ్ఞప్తి చేశారు. ఈ పరిస్థితుల మధ్య హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్వయంగా రంగంలోకి దిగారు. షేక్పేట్, టోలీచౌకీల్లో పర్యటించారు. లోతట్టు ప్రాంతాల్లో తిరిగిగారు, విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బందితో మాట్లాడారు వివరాలను అడిగి తెలుసుకున్నారు .వర్షపునీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ఇతర విపత్తు నిర్వహణ ఏజెన్సీలుఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ వరద పరిస్థితులను ఎదుర్కొంటోన్నాయని, నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుజాగ్రత్త చర్యలను తీసుకుంటున్నామని అన్నారు.

### జియాగూడ మూసినది పరివాహక ప్రాంతాన్ని

# సందర్శించిన కలెక్టర్

## ప్రమాదకరమైన భవనాల్లో ఉంటున్న ప్రజలను సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః వాతావరణ అధికారులు హైదరాబాద్ జిల్లాను రెడ్ ఏలర్ట్ను ప్రకటించిన నేపథ్యంలో ఆదివారం హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి జియాగూడ మూసి నది పరివాహక ప్రాంతాన్ని సందర్శించి, నదిలోని నీటి ప్రవాహంను పరిశీలించారు. అనంతరం మూసి నది బఫర్ జోన్ వంద ఫీట్ల రోడ్డు ప్రక్కన తాత్కలికంగా ఏర్పాటు చేసుకున్న చెత్తను సేకరించే కార్మికులతో వారి యోగ క్షేమాలను అడిగితెలుసుకున్నారు. మూసి నదిలో నీటి ఉధృత పెరిగే అవకాశం ఉన్నందున అందరు అప్రమత్తంగా ఉండాలని వారిని సూచించారు.

మిగతా 2లో

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**● అధికారుల, సూచనలు, సలహాలు పాటించాలి ● స్పూర్తి సేవా సమితి అధ్యక్షులు సంజయ్‌కుమార్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃగత రెండు మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, మరో రెండు రోజులు పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ కూడా ప్రకటించిన నేపద్యంలో ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు పాటించాలని స్పూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్‌కుమార్ తెలిపారు. కాలనీలలోని నాలాలు, మ్యాన్ హోల్స్ సమీపానికి దయచేసి వెళ్లకుండా ఉండాలన్నారు. వృద్దులు, మహిళలను, పిల్లలను బయటకు పంపవద్దని, చెరువులు, కుంటలు, వాగుల వద్ద వరద ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుందని అందుకోసం అటు వైపు వెళ్లకు ండా ఉండాలని ఆయన మనవి చేశారు. ఎడతెరిపి లేని వర్షం కారణంగా విద్యుత్ ప్రవ హించే ప్రమాదం ఉన్నందున కరెంటు స్థంభాల వద్దకు వెళ్ల వద్దని సంజయ్ కోరారు. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు కూడా అప్రమత్తమై సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నందున వారి సూచనలు పాటిస్తూ సహకరిం చాలని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ ప్రజలను కోరారు. వర్షాల మూలంగా ప్రజలు అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని, అవసరమైన పక్షంలో జిహెచ్ఎమ్‌సి కంట్రోల్ నెంబర్ 9704601866, జిహెచ్ఎమ్‌సి ట్రీ కటింగ్ నెంబర్ 6309062583, జిహెచ్ఎమ్‌సి బెగ్గర్స్ లిఫ్టింగ్ నెంబర్ 915490 1720, వాటర్ లాగింగ్ నెంబర్ 9000113667, ఎలక్ట్రిసిటి కంట్రోల్ నెంబర్ 7382072106 ఫోన్ నెంబర్లకు సమాచారం అందజేయాలని ఆయన తెలిపారు.

## వర్షాల నేపథ్యంలో అధికారులు

# అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజి తరువాయి**

: సరిపడా నీరు సరఫరా అవుతుందా..? అని.. నాణ్యత గురించి కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు సరఫరా అయ్యే సమయంలో కచ్చితంగా మంచినీటి నాణ్యతను పరీక్షించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా తాగునీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బస్తీలు, లోతట్టు ప్రాంతాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. క్లోరిన్ బిల్లలను ఇంటింటికి పంపిణీ చేసి, వాటిని వినియోగించి నీటిని శుద్ధి చేసుకునే తీరుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అక్కడే నగరానికి మంచినీరు సరాఫరా చేసే గండిపేట కాండూన్ అమర్చిన ప్రెషర్ ఫిల్టర్లను పరిశీలించారు. **★జంట జలాశయాల సందర్శన :** హిమాయత్ సాగర్ మరియు ఉస్మాన్ సాగర్ (గండిపేట) జంట జలాశయాలు ఎగువ ప్రాంతాల్లో భారీగా కురుస్తున్న వర్షాల వల్ల రిజర్వాయర్లకు వరద నీరు వచ్చి చేరడంతో.. జలమండలి ఎండీ అశోక్ రెడ్డి జంట జలాశయాలను అధికారులతో కలిసి సందర్శించారు. జంట జలాశయాలకు వరద మొదలైనందున జలమండలి ఎండీ అశోక్ రెడ్డి.. రెవెన్యూ, సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. ఎప్పటికప్పుడు వరద పరిస్థిని అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడాననికి, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు సన్నద్ధం కావాలని హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాల పరిపాలనా యంత్రాంగంతో పాటు.. జీహెచ్ఎంసీ, పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. **క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఈడీ:** భారీ వర్షాల నేపథ్యంలో జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్ సైతం నగరంలోని బండ్లగూడా, హనుమాన్ నగర్, గోడే కె ఖబర్ సెక్షన్ పరిధులలో సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. నీరు నిలిచే ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలనీ.. ఈఆర్టీ టీఎంలు ఎప్పటికప్పుడు రహదారుల్లలో నీటి నిల్వ ఉండకుం డా చూసుకోవాలని, ఎక్కడైనా మాన్ హోల్ ధ్వంసం అయినా కనిపించకుండా పోయినా వెంటనే కొత్త మాన్ హోల్ ఏర్పాటు చేయాలని సూచించారు. మంచినీరు, మురుగునీరు సంబంధించిన ఏమైనా ఉంటే జలమండలి కస్టమర్ కేర్ నెంబర్ 155313 కి ఫోన్ చేసి పిర్యాదు చెయ్యాలని సూచించారు.

## జియాగూడ మూసినది పరివాహక ప్రాంతాన్ని సందర్శించిన కలెక్టర్



**మొదటి పేజి తరువాయి :**జిల్లాలో ఏడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలవల్ల ఆస్తి,ప్రాణ నష్టం సంభవించకుండా లోతట్టు ప్రాంతాల ప్రజలను ఏప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. జియాగూడ మూసినది వరద నీటి ప్రవాహ వేగాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి లోతట్టు ప్రాత ప్రజలతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్నందున చెరువులు,కుంటలు, మూసి నది వరద నీటి నిల్వలను ఏప్పటికప్పుడు పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఉస్మాన్‌సాగర్,హిమాయత్‌సాగర్‌లలో వరద నీరు చేరడంవల్ల,గేట్లు ఏత్తి మూసిలోకి వరద నీటిని వలదడం జరుగుతుందని,దీంతో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తంచేసి, రెండు గంటల ముందు సహాయ శిబిరాలకు తరలించాలన్నారు. ఏక్కడకూడా ఆస్తి,ప్రాణ నష్టం సంభవించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఏక్కడైతే సమస్యలు తలెత్తితే,వెంటనే ప్రజలు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ 040-23202813/90 63423979 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. ప్రజలనుంచి వచ్చే ఫోన్ కాల్స్‌పై సత్వరమే స్పందించాలని పోలీస్,రెవెన్యూ, విద్యుత్,బల్దియా ,ఇరిగేషన్,వైద్య శాఖలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి తగిన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.....** హైదరాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద ఉధృతి దృష్ట్యా ఏక్కడ కూడా ఏలాంటి సంఘటనలు జరుగకుండా మూసి పరివాహక ప్రాంతం,లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను ఏప్పటికప్పుడు అప్రమత్తం చేసి, సమర్ధవంతంగా సమన్వయంతోకల్సి పనిచేయాలని ఆయన ఆదేశించారు. విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే తగిన చర్యలు తప్పవని,ప్రజల సమస్యలపై సత్వరమే స్పందించాలని,చెట్లు విరగడం,రోడ్లు దెబ్బతినడం,పాత గోడలు పడిపోవడంవంటి సంఘటనలు ఉంటే సత్వరమే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలు,వృద్దులు,ఇండ్ల నుంచి బయటకు రాకుండా అవగాహన కల్పించాలని, ఏప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని, వర్షాలవల్ల పాఠశాలలు, వర్షాలవల్ల పాఠశాలలు, గురుకులాల్లో జ్వరాలు ,అంటు వ్యాధులు ప్రబలకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశిం చారు. క్షేత్రస్థాయిలో ఆర్డీవోలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని,కంట్రోల్ రూమ్‌లలో అనుబంధ శాఖల అధికారుల ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంచాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా హైదరాబాద్ ,సికింద్రాబాద్ డివిజన్ల వారిగా మండలాల్లో చేపడుతున్న చర్యలపై తహసిల్దార్లతో సమీక్షించారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు కదిరివన్,ఈ. వెంకటాచారి, ఆర్డీవోలు జ్యోతి,దశరథ్ సింగ్,తహసిల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో వర్షా భావంతో దెబ్బతిన్న ప్రాంతాలను పర్యటించిన హెచ్ఎండిఏ కమిషనర్ సరఫరాజ్ అహ్మద్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.
సీఎం ఆదేశాల మేరకు హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ నగరంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అన్ని విభాగాల అధికారులు మరియు ఇంజనీరింగ్ అధికారులు వర్షాభావంతో దెబ్బతిన్న పలు ప్రాంతాలను పర్యటించాలని ఆదేశించారు. వర్షాభావ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. అదేవిధంగా హెచ్ఎండిఏ కమిషనర్ పలు ప్రాంతాలను పర్యటించి వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను లేఅవుట్లు ,ఫ్లై ఓవర్ రోడ్లపై నీటి నిల్వలను తొలగించేందుకు అన్ని చెయ్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఉప్పల్ భగత్ కోకాపేట్ ప్రధాన రహదారులు( ఎన్టీఆర్ మార్గ ,ట్యాంక్ బండ్) పీవీఎన్ఆర్ బాచుపల్లి లో జరుగుతున్న అభివృ ద్ధి పనులను తనిఖీ చేశారు. రోడ్లపై నిలిచిపోయిన నీటిని తొలగించి రవాణా ఇబ్బందులు తొలగించారు.

## ఐడీపీఎల్ క్రాంతి ఆటో యూనియన్ అనుబంధం సమావేశం



కొంపల్లి మేజర్ న్యూస్ : గాంధీనగర్ యూనియన్ ఆఫీసులో నియోజకవర్గ అద్యక్షులు హరినాథ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ ఐడీపీఎల్ క్రాంతి ఆటో యూనియన్ (ఏఐటీయూసీ) అనుబంధం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా ఆటో యూనియన్ ఇన్చార్జి బెజ్జలకృష్ణమూర్తి, జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 12 వేల రూపాయలు ఆటో కార్మికులకు ఇవ్వాలని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ఆటోరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. 2014 నుండి ఆటో మీటర్ చార్జీలు పెంచక పోవడంతో కార్మికులు నష్టపోవాల్సి వస్తుందని, కార్మికులందరూ ఏకతాటిపై నిలచి పోరాటాలకు సన్నద్ధం కావాలి అని పిలువునిచ్చారు. ఈ సమావేశంలో క్రాంతి ఆటో యూనియన్ అధ్యక్షుడు రాజ్ కుమార్, కార్యదర్శి ఎల్లస్వామి, కోశాధికారి కుమార్, సతీష్, ఆటో కార్మికులు పాల్గొనడం జరిగింది.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటించిన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శనివారం రాత్రను నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాలలో ఆదివారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను అధికారులు అందరు సమన్వయ పరుచుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరించేలా అన్ని శాఖల అధికారులు అప్రమతంగా ఉండాలని ఆదేశాలు చేశారు. ప్రజలెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రామంలో వివిధ శాఖల అధికారులు, సీనియర్ అసిస్టెంట్ ప్రతాప్ సింగ్, ఇంజినర్ అరుణ్, సూపర్వైజర్ సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి : కార్పొరేటర్ శ్రీనివాసరావు

## ప్రజలు అవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటికి రాకూడదు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటికి రావొద్దు అని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు.గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం కారణంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు ఔట్ లెట్ (తూము) స్థితిగతులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అంబీర్ చెరువు పూర్తిగా నిండు కుండల నిండు కుంది అని అన్నారు. ఔట్ లెట్ వద్ద పరిస్థితిని చెరువు కట్ట సామర్థ్యం ను పరిశీలించడం జరిగిందన్నారు.ఔట్ లెట్ ద్వారా వెలువడుతున్న నీటి ప్రవాహం ద్వారా చెరువు దిగువున గల కాలనీ లు, లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా ఇరిగేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ముంపుకు గురైన కాలనీ లలో మోటర్ల ద్వారా నీటి తొలగించి యాదస్థితికి తీసుకురావాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడాలని కోరారు. ప్రజలు అబద్రత కు లోను కాకుండా ధైర్యంగా ఉండాలని, వర్షాలు పడుతున్న సమయంలో ఇంటి నుండి బయటకి రాకుండా ఉండాలని తప్పని పరిస్థితుల్లో బయటకి వస్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా అధికారులు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలు, నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ప్రజలకు నిత్యం ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని అన్నారు. ఎక్కడ ఏ సమస్య తలెత్తిన వెంటనే పరిష్కరించేలా చూడాలని అధికారులకు సూచించారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ సూచించిన క్రమంలో డివిజన్ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. అవసరమైతే తప్ప ఇళ్లలో నుంచి బయటకు రాకూడదని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల కాలనీవాసులు తగు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిదంగా విద్యుత్ స్తంభాలు, పురాతనమైన ఇళ్లకు దూరంగా ఉండాలని తెలియజేసారు. అదేవిధంగా తాగునీటి పైప్‌లైన్ల లీకేజీలుంటే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. మీ కాలనీల్లో, బస్తీలలో సమస్యలుంటే అత్యవసరంగా ఏదైనా ప్రమాదాలు పొంచి ఉంటే కార్పొరేటర్ కార్యాలయానికి సమాచారం అందించాలని తెలిపారు.

# నిరుపేదలకు 'శ్రేయ ఫౌండేషన్' సహాయం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : సంపాదనలో ఎంతో కొంత నిరుపేదలకు ఇవ్వడంలో సంతృప్తి ఉంటుంది. ఆ సంతృప్తిని ఎంత పెట్టినా కొనలేం. సామాజిక బాధ్యతను తమ కర్తవ్యంగా భావించిన 'శ్రేయ గ్రూప్ ఆఫ్ కంపెనీలు' ఔదార్యం చూపించాయి. కస్టమర్లు, ఉద్యోగులకు వెన్నుదన్నుగా నిలిచాయి. ఈ మేరకు ముంబైలోని రాడిసన్ బ్లూ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. శ్రేయ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా కస్టమర్లు, ఆర్థికంగా వెనుకబడిన ఉద్యోగులకు మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా శ్రేయ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్, శ్రేయ ఫౌండేషన్ ప్రెసిడెంట్ హేమంత్ కుమార్ రాయ్ మాట్లాడుతూ ప్రధానంగా నాలుగు ప్రోగ్రామ్‌ల ద్వారా సేవ చేసేందుకు ముందుకు వచ్చామన్నారు. కంపెనీ ప్రవేశ పెట్టిన నాలుగు ప్రోగ్రామ్‌లలో ఒకటోది బిల్డింగ్ మెటీరియల్ ఇనిషియేటివ్ ప్రోగ్రాం అన్నారు. ఆర్థికంగా వెనుకబడి సొంత ఇంటి కోసం కలలు కనే వారికి ఆర్థిక సహాయం అందించడం ఈ ప్రోగ్రామ్ లక్ష్యమన్నారు. శ్రేయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రేయ ఆషియానా ద్వారా, అద్దె ఇళ్లు లేదా సొంత స్థలంలో నివసిస్తున్నప్పటికీ ఇల్లు నిర్మించుకోవడానికి వనరులు లేని వారికి అవసరమైన మద్దతు ఇస్తుందన్నారు. రెండోది చైల్డ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ అన్నారు. దీని కింద ఎల్కేజీ నుంచి 12వ తరగతి వరకు నిరుపేదలైన పిల్లల విద్యా ఖర్చులను శ్రేయ ఫౌండేషన్ భరిస్తుందన్నారు. ఆర్థిక పరిమితులు చదువుకు ఆటంకం కలిగించకూడదన్నారు. మూడోది ఉన్నత విద్యా కార్యక్రమం అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు ఉన్నత విద్యను అభ్యసించడంలో సహాయపడేందుకు ఈ ప్రోగ్రామ్ రూపొందించబడిందని తెలిపారు. శ్రేయ ఫౌండేషన్ ఉన్నత చదువుల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆర్థిక సహాయం అందజేస్తుందని పేర్కొన్నారు. నాలుగోది గర్ల్స్ మ్యారేజ్ ఇనిషియేటివ్ ప్రోగ్రాం అన్నారు. ఈ ప్రోగ్రామ్ కింద వెనుకబడిన బాలికల వివాహాలకు మద్దతు ఇస్తుందన్నారు. వివాహ సమయంలో కుటుంబాలు ఆర్థిక భారాన్ని ఎదుర్కోకుండా చూసేందుకు ఆర్థిక సహాయం చేయనున్నామని తెలిపారు. నగలు, ఎలక్ట్రానిక్ వస్తువుల వంటి వస్తువులను అందజేస్తుందన్నారు.ఈ ప్రోగ్రామ్‌లు శ్రేయ గ్రూప్ అనుబంధ సంస్థలు, కస్టమర్‌లు, ఉద్యోగులకు అందుబాటులో ఉన్నాయన్నారు. దీని ద్వారా 27 వేల మంది వ్యక్తులు ప్రయోజనం పొందుతున్నారన్నారు. ఏప్రిల్ 2025 నుంచి ఈ కార్యక్రమాలు సాధారణ ప్రజలకు విస్తరించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల్ క్లబ్ సభ్యులు పీ మహేశ్వర్, డీ తత్తయ్య, బీ.ఎం.డీ., విక్రమ్ చక్రవర్తి, ఎం. శ్రీషా, రాజేష్ సింగ్, అవధేష్ కుమార్, జమీల్ అహ్మద్, గౌరవ్ యాదవ్, నానా జీ గంటా, గీత, జలోన్వి, సన్నీ వైస్ ప్రెసిడెంట్, విశాల్ సరోజ్, అజయ్ మిశ్రా, భాను ప్రతాప్ సింగ్, నమిత్ సింగ్, శ్యామ్ మిశ్రా, వివేక్ యాదవ్, ధర్మేంద్ర సింగ్, శ్రేయ గ్రూప్ సీఎండీ శ్రేయ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్, సంగీతా రాయ్, వైస్ చైర్ పర్సన్, ఫ్యూచర్ శ్రేయా రాయ్ పాల్గొన్నారు.

# మా ఇ ఎన్ టి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో 68వ హెడ్ అండ్ నెక్ లైవ్ సర్జికల్ వర్క్ షాప్



సోమాజిగూడ/మేజర్ న్యూస్:డాక్టర్ నాగార్జున రెడ్డి మా ఇ ఎన్ టి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హెడ్ అండ్ నెక్ సర్జన్ మాట్లాడుతూ మా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో హెడ్ అండ్ నెక్ లైవ్ సర్జికల్ వర్క్ షాప్ గురించి వివరించారు.ఇ యొక్క వర్క్ షాప్ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలకు హెడ్ అండ్ నెక్ క్యాన్సర్ పై అవగాహన మరియు వైద్య విద్యార్థులకు భవిష్యత్ లో ట్రైనింగ్ కోసం ఉపయోగపడుతుంది అన్నారు.ప్రజలలో తల మెడ భాగంలో వచ్చే క్యాన్సర్ మరియు కనతుల పట్ల జాగ్రత్త పడాలి అన్నారు.ఇ వర్క్ షాప్ లో సుమారు 120 మంది పాల్గొన్నారు దీనిలో హైదరబాద్ లో ప్రముఖ ఇ ఎన్ టీ డాక్టర్లు, జూనియర్ డాక్టర్లు , వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.వర్క్ షాప్ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలలో హెడ్ అండ్ నెక్ క్యాన్సర్ పట్ల అవగాహన మరియు వైద్య విద్యార్థులకు భవిష్యత్ లో జూనియర్ డాక్టర్లకు వైద్య చికిత్సను మెరుగుపర్చడానికి ఇ వర్క్ షాప్ ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు.మా ఇ ఎన్ టి మరియు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అన్ని రకాల క్యాన్సర్లకు వైద్యం మరియు రీహబిలిటేషన్ కూడా అందుబాటులో ఉందని డాక్టర్ నాగార్జున రెడ్డి అన్నారు.ఇ వర్క్ షాప్ లో లైవ్ సర్జరీలు నిర్వహించి వైద్యులకు క్యాన్సర్ చికిత్స పట్ల సందేహాలు సలహాలు సూచనలు తెలిపారు అలాగే ఇ వర్క్ షాప్ లో పేషెంట్లకు జరిగిన సర్జరీలు ఉచితంగా చేయడం జరిగింది అని అన్నారు. ఇ కార్యక్రమంలో డాక్టర్ కె ఆర్ మేఘనాథ్, డైరెక్టర్ మా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, డాక్టర్ నాగార్జున రెడ్డి హెడ్ అండ్ నెక్ సర్జన్ మా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రొఫెసర్ ప్రతమేశ్ పాయ్ సర్జన్ హెచ్ ఏన్ సీ ఐ ఐ, డాక్టర్ అక్షయ్ సర్జన్ సిటీ కేర్ ఆస్పత్రి బెంగళూరు, డాక్టర్ శశి కృష్ణ మా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్ ఎన్ ఎస్ జ్యువెలరీ షాప్ రెండో వార్షికోత్సవం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపపేట్ డివిజన్ కర్మన్ ఘాట్ ప్రధాన రహదారిలోని ఎల్ ఎన్ ఎస్ జువెలరీ షాప్ రెండవ వార్షికోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. గత రెండు సంవత్సరాలుగా కస్టమర్లకు అనుగుణంగా వ్యాపారం కొనసాగుతున్నందున ఎల్ ఎన్ ఎస్ జువెలరీ షాపు బాగా నడుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలంపల్లి శ్రీనివాస్, జివస్ మూర్తి ,రేకవర్ రాములు, సరూర్నగర్ మండల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పద్మ రాము గుప్తా, నల్ల సాయిచంద్, రంగ పవన్, గంగ లావణ్య, జీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ ప్రజలకు అండగా కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు డివిజన్ వాసులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని శతవాహన నగర్, మైత్రి నగర్, అల్తాఫ్ నగర్,ధర్మపురి కాలనీ, సాయి నగర్, జన ప్రియా,వడ్డెర బస్తి, తపోవన్ కాలనీ మరియు ఇతర కాలనీలో పర్యటించి మ్యానువల్స్ పై చెత్తాచెదారం నిండితే దానిని వెంటనే మాన్ సూన్ టీం తొలగిస్తున్నట్లు తెలిపారు. వర్షాలు కురిచిన లోతట్టు ప్రాంతాల్లో ఎవరికీ ఇబ్బందులు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అధికారులు కూడా కాలనీ లో పర్యటిస్తూ ఎక్కడ ఎల్లాంటి ఇబ్బంది కల్గకుండా చర్యలు తీసుకుంటున్నారు అని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ రెడ్డి, నరేష్ మరియు కాలనీ ప్రతినిధులు శ్రీపాతి రావు, రాజు,రవి కుమార్, జగదీశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ లోని భారతీయులకు అండగా కేంద్రం నిలవాలి

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్ లో విద్యార్థులు చేసిన ఉద్యమాన్ని పక్కదారి పట్టించి హిందువులను టార్గెట్ చేసి హతమార్చడం లాంటి చర్యలకు పాల్పడిన నేపథ్యంలో బాంగ్లాదేశ్ లో ఉన్న భారతీయులను సురక్షితంగా భారతదేశకి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో రిజర్వేషన్లపై జరిగిన ఆందోళనలు మాజీ ప్రధాని హసీనాలేని బంగ్లాదేశ్ లో మరిన్ని సమస్యలు భారతీయులు ఎదుర్కోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ లో 19 వేల మంది భారతీయులు ఉండగా వారిలో కొద్ది మంది మాత్రమే భారత్ కు వచ్చారని అతి క్రూరంగా హిందువులను హతమార్చడం అత్యాచారాలు చేయడం దేవాలయాలు ధ్వంసం చేయడం బంగ్లాదేశ్ ఇస్లామిక్ మతోన్మాదుల అరాచకాలపై ఉక్కు పాదం మోపవలసిన అవసరం ఉందని అన్నారు. గతంలో ఉక్రెయిన్ లో జరిగిన యుద్ధ సమయంలో భారతీయ వైద్య విద్యార్థులను సురక్షితంగా తీసుకువచ్చిన కేంద్రం బంగ్లాదేశ్ నుండి మన వారిని తీసుకురావడంలో ఎందుకు మీనమేషాలు లెక్కబెడుతుందని ప్రశ్నించారు. ముస్లిం దేశమైన ప్రాంతంలో మన వారికి రక్షణ లేదని అది కేంద్ర ప్రభుత్వం గుర్తించి మన భారతీయులను తక్షణమే బంగ్లాదేశ్ నుండి భారత్ కు తీసుకొని రావాలని డిమాండ్ చేశారు. ఉక్రెయిన్ యుద్ధం జరిగినప్పుడు ఒక విధంగా ఇస్లామిక్ దేశమైన బంగ్లా దేశంలో భారతీయులపై ఒక విధంగా వ్యవహరించడం సరి అయిన చర్య కాదని తక్షణమే భారతీయులందరి భారత్ కు తీసుకొని రావాలని కేంద్రం తక్షణమే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వక్కలంక శ్రీనివాస్ రావు ప్రశ్నించారు.

## ఫిట్‌నెస్‌లో అత్యుత్తమ శిక్షకురాలుగా అవార్డు సాధించిన హైదరాబాద్ మహిళ

● ముబీన ఖాన్‌కు ఉత్తమ కోచ్ అవార్డు ● సర్టిఫైడ్ ఎక్సర్‌సైజ్ వెల్‌నెస్ ప్రొఫెషనల్‌గా గుర్తింపు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃనగరంలోని వనస్థలి పురానికి చెందిన ముబీ స్ ఫిట్నెస్ జోన్ వ్యవస్థాపక శిక్షకురాలు శ్రీ మతి ముబీన ఖాన్ ను ఉత్తమ కోచ్ అవార్డు వరించింది. దేశ రాజధానిలోని ఢిల్లీలో సెపి ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ కార్యక్రమంలో దేశం నలు మూలల నుండి మహిళా మైండ్ అండ్ బాడీ ఫిట్నెస్ శిక్షకులలో ఉత్తమమైన వారిని ఎంచి ఏటేటా ఈ అవార్డులను ప్రధానం చేస్తారు. ఈ ఏడాది నగరానికి చెందిన ముబీన ఖాన్ అత్యుత్తమ శిక్షకురాలుగా ఎంపికై నిర్వాహకుల చేతుల మీదుగా అవార్డును అందుకోవడంతో పలువురు ముబీన ను అభినందిస్తున్నారు. ముబీన ఖాన్ అవార్డు సాధించడం ఇది 3వ సారి. మైండ్ అండ్ బాడీ కోచ్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి శరీర కదకలికలు, మానసిక దృష్టి, గైడెడ్ రీడింగ్‌లను మిళితం చేసే వ్యాయామా లను కలపడం ద్వారా ఆమె ఖాతాదారులకు ఫలితాలను అందించగలదు. హైదరాబాద్‌కు చెందిన సర్టిఫైడ్ ఎక్సర్‌సైజ్ వెల్‌నెస్ ప్రొఫెషనల్‌గా గుర్తింపు పొందినందుకు ముబీన ఖాన్ ఈ అవార్డును అందుకుంది. ఆమె ఎఫ్ఎస్ఎస్‌సి కౌన్సిల్‌తో 2015లో తన ఫిట్‌నెస్ ప్రయాణాన్ని ప్రారంభిం చింది. అనేక జాతీయ, అంతర్జాతీయ ధృవపత్రాలను కలిగి ఉంది. కోవిడ్ మహమ్మారి సమయంలో మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో, సర్టిఫైడ్ మైండ్ బాడీ కోచ్‌గా పని చేయడంలో కూడా ఆమె కీలక పాత్ర పోషించింది. డిప్లోమా ఇన్ న్యూట్రిషనల్, స్పెషలిస్ట్ ఇన్ ఉమెన్ సెల్, ఫంక్షనల్ ఇన్ స్ట్రెంత్ ట్రైనింగ్ వంటి కొన్ని ప్రత్యేక ప్రభుత్వ ధృవపత్రాలను కూడా ముబీన ఖాన్ అందుకుంది.

## గడ్డం శ్యామల సాహిత్యం ఆవిష్కరణ




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః మహిళా కవయిత్రుల సామాజిక మాధ్యమ వేదికవాట్స్ ఆఫ్ సమూహం ఆత్మీయసమ్మేళనం త్యాగరాయగానసభలో జరిగింది. డా.గడ్డం శ్యామల రచించిన సాహిత్యదీపిక వ్యాససంపుటి, సాంధ్య వర్ణాలు కవిత్వం,శ్యామల స్వరాంజలి కవితాసంపుటి ఆవిష్కరణ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు– డా.ఏనుగు నర్సింహారెడ్డి, ఆచార్య ఎస్వీరామారావు,సూరారం శంకర్,ఆచార్య వెల్దండ నిత్యానందరావు, శాంతికృష్ణ, ముకుంద సుబ్రహ్మణ్యశర్మ, జ్యోత్స్న,శ్యా మల జ్యోత్స్న, శివలక్ష్మిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గన్ పార్కువద్ద వర్షంలోనే సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలు చేయాలంటూ ధర్నా నిర్వహించిన తెలంగాణ ఉద్యోగ జేఏసి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం అసెంబ్లీ ఏదురుగానున్న గన్ పార్కువద్దగల తెలంగాణ అమరవీరుల స్తూపంవద్ద తెలంగాణ రాష్ట్ర జే.ఏ.సి. పెద్దలు మారం జగదీశ్వర్,ఏలూరు శ్రీనివాసరావుల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఓవైపు కుండపోత వర్షం కురుస్తున్నప్పటికి,వర్షాన్నిసైతం లేక్క చేయకుండా పెద్ద ఏత్తున ఉద్యోగులు తరలివచ్చి సి.పి.ఎస్.ను రద్దు చేసి,ఓ.పి.ఎస్.ను అమలు చేయాల ంటూ తమ నిరసనను వ్యక్తంచేశారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో పెద్దలు శ్రీపాల్‌రెడ్డి,స్థితా ప్రజ్ఞ,టి.జి.ఓ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ, టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీ,అధికారుల సంఘం ప్రతినిధులు వెంకట్,ఎం.బి. కృష్ణా యాదవ్,కేంద్ర సంఘం సభ్యులు కె. వేంకటేశ్వర్లు,ఉమాదేవిరెడ్డి,శైలజా,బి. శంకర్,నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,ఖాదర్ బిన్ హసన్,జిల్లా సభ్యులు విక్రమ్‌కుమార్,కె.ఆర్ .రాజ్‌కుమార్,ఉమర్ ఖాన్,కె.శ్రీనివాస్,ఖాలీద్,ముఖీమ్ ఖురేషి,శ్రీధర్‌రాజు,కృష్ణ ఇతర యూనిట్ల అధ్యక్ష,కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గన్ పార్క్ ప్రాంగణం ఉద్యోగుల నినాదాలతో దద్దరిల్లింది. కేంద్రం ఉద్యోగులపట్ల అనుసరిస్తున్న విధానంను వెంటనే మార్చుకోవాలని, ఉద్యోగులందరికి పాత పెన్షన్ విధానంను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. సి.పి.ఎస్.,యు.పి.ఎస్. వద్దురా.... ఓ.పి.ఎస్. విధానం ముద్దురా....అని ముక్తకంఠంతో ఉద్యోగులు నినాదాలతో హోరేత్తించారు.

## కాలనీల వాసులు అప్రమత్తంగా ఉండాలి

● అత్యవసం అయితేనే బయటకు రావాలి

● అధికారుల సూచనలు, సలహాలు పాటించాలి

● వనస్థలిపురం బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్‌గుప్త



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃగత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురస్తున్న ందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రాకుండా ఉండాలని బిఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అద్యక్షులు చింతల రవికుమార్ కోరారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించడంతో పాటు రెడ్ అలర్ట్ ప్రకటించిన నేపద్యంలో ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నాలాలు, మ్యాన్ హోళ్ల సమీపానికి దయచేసి వెళ్లవద్దని ఆయన సూచించారు. వృద్దులు, మహిళలను, పిల్లలను బయటకు పంపవద్దని, చెరువులు, కుంటలు, వాగుల వద్దకు వెల్లకుండా ఉండాలన్నారు. ఎడతెరిపి లేని వర్షం కారణంగా విద్యుత్ ప్రవహించే ప్రమాదం ఉన్నందున కరెంటు స్థంభాల వద్దకు వెళ్లవద్దన్నారు. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి ప్రాణ, ఆస్తి నష్టాలు జరుగకుండా చూసుకోవాలని చింతల రవికుమార్ కోరారు. అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తు అవసరమైతె జిహెచ్ఎమ్‌సి కంట్రోల్ నెంబర్ 9704601866, జిహెచ్ఎమ్‌సి ట్రీ కటింగ్ నెంబర్ 63090 62583, జిహెచ్ఎమ్‌సి బెగ్గర్స్ లిఫ్టింగ్ నెంబర్ 9154901720, వాటర్ లాగింగ్ నెంబర్ 9000113667 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఆయన వివరించారు.

## బిజెపి విశ్వకర్మ సెల్ రాష్ట్ర కో కన్వీనర్‌గా కౌలె జగన్నాథం

### నియామక పత్రం అందజేసిన స్టేట్ కన్వీనర్ పూసల బ్రహ్మాచారి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిజెపి విశ్వకర్మ సెల్ రాష్ట్ర కో కన్వీనర్‌గా ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాగర్ కాంప్లెక్స్ కాలనీకి చెందిన కౌలె జగన్నాదం నియమితులయ్యారు. ఈ మేరకు విశ్వకర్మ సెల్ రాష్ట్ర కన్వీనర్ పూసల బ్రహ్మాచారి నియామక ఉత్తర్వులు జారీ చేస్తు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జగన్నాదం మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను విశ్వకర్మ సెల్ రాష్ట్ర కో కన్వీనర్‌గా నియమించడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, విశ్వకర్మల సంక్షేమంతో పాటు ప్రభుత్వం ద్వారా విశ్వకర్మలకు రావాల్సిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందే విధంగా ముందుకు సాగుతానని, విశ్వకర్మల సమస్యలను కేంద్ర ప్రభుత్వ పెద్దలు, రాష్ట్ర ప్రభుత్వాలకు వివరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి బండి సంజయ్, తల్లోజు ఆచారి, పూసల బ్రహ్మాచారిలకు ఈ సందర్భంగా కౌలె జగన్నాదం కృతజ్ఞతలు తెలియజేశారు.

## 'ప్రొ.కోదండరాంకు సన్మాన మంటే తెలంగాణ సమాజానికే సన్మానం'

### ఎం.నరసయ్య

### పౌర సన్మానం పోస్టర్ ఆవిష్కరణ...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ ఉద్యమసారథి, తెలంగాణజనసమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.కోదండరాం ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా ఈనెల 4న ఆత్మీయ పౌరసన్మాన ం చేయనున్నట్లు గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ఎం.నరసయ్య పేర్కొన్నారు. ముషీరాబాద్ జనసమితి కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లో పోస్టర్‌ను ఆవిష్కరించారు.ప్రొ.కోదండరాంకు సన్మానం అంటే తెలంగాణ సమాజానికే సన్మానం చేసిన్నట్లు –అని ఎం.నరసయ్య ఈ సందర్భంగా పేర్కొన్నారు .లోయర్ ట్యాంక్‌బండ్ కట్టమైసమ్మ దేవాలయం నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వరకు ఈ సందర్భంగా భారీ ర్యాలీ ఉంటుందన్నారు. తెలంగాణకళారూపాలు ఈ ర్యాలీలో ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ అన్నారు.తెలంగాణఉద్యమకారులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎం.నరసయ్య పిలుపునిచ్చారు.బట్టల రామచందర్,ఎస్.జస్వంత్ కుమార్, గుండెల్లి రవీందర్ యాదవ్, అజయ్‌గౌడ్, కారునూరి సుధాకర్, వెంకటయ్య, ,జయపాల్ రెడ్డి, మానేపల్లి లక్ష్మణ్, నరేశ్, రాకేశ్ తదితరులు ఈ పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

## అంజనీకుమారికి 'గిడుగు' పురస్కారం




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగురామ్మూర్తి పంతులు జయంతి (తెలుగు భాషా దినోత్సవం)ని పురస్కరించుకుని సమాజ,కళాసేవకురాలు పీవీపీ అంజనీకుమారికి గిడుగు పురస్కారం అందుకున్నారు.ఈ కార్యక్రమాన్ని గిడుగు కుటుంబసభ్యురాలు , గిడుగు రామ్మూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు క్రాంతి కృష్ణ నిర్వహించారు.నవ్యాంధ్ర రచయితల సంఘం(కలిమిశ్రీ) పాల్గొన్నారు. శంకవేదిక (విజయవాడ)లో ఈ అరుదైన పురస్కారాన్ని తాను అందుకున్నట్లు అంజనీ కుమారి ఓ ప్రకటనలో తెలిపారు.వరుసగా మూడో సారి ఈ సంస్థనుండి పురస్కారం అందుకోవడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేసారు. అనాథాశ్రమాలుకు సహకారం, అనాథలను ఆదుకోవడం, నిరుపేద విద్యార్థులకు చదువుకునేందుకు సహకారం ,విద్యార్థులకు దుస్తులు, స్వెట్లర్లు,నోట్ బుక్స్,ప్యాడ్స్ పెన్స్, ఉపకార వేతనాలు అందివ్వడం ..ఇలా పలు సేవా కార్యక్రమాలు, కళాసంస్థలకు చేయూత నివ్వడం ద్వారా సాహిత్యసేవ ,సామాజి సేవలను నిరంతరం అందిస్తున్నందుకు అంజనీ కుమారికి ఈ అవార్డు దక్కింది.బిక్కికృష్ణ(కవి), కలిమిశ్రీ ,నిర్వాహ కురాలు క్రాంతికృష్ణకు పురస్కార గ్రహీత అంజనీ కుమరి కృత జ్ఞతలు తెలిపారు.

# చంపాపేట్ డివిజన్లో భారీ వర్షాలకు నేల కూలిన చెట్లు, కరెంట్ స్తంభాలు

## సహాయక చర్యలలో కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపపేట్ డివిజన్ వివిధ కాలనీలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి కర్మంఘాట్ ఓల్డ్ విలేజ్ గాలి వర్షానికి విరిగిపడిన పెద్ద వేపచెట్టు స్థానికుల సమాచారం మేరకు వెంటనే – బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది, హార్టికల్చర్, టి.ఎస్.ఎస్.పి.డి.సి.ఎల్, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) సిబ్బంది అక్కడికి చేరుకొని యుద్ధప్రాతిపదికన చెట్లను తొలగించి ఇబ్బంది లేకుండా చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురిసిన వర్షానికి, గాలికి వివిధ కాలనీలో చెట్లు కొమ్మలు విరిగిపడటం, 4 వరకు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు చేపట్టి ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేయడం జరిగిందనీ తెలిపారు. అకాల వర్షం,గాలి కారణంగా విద్యుత్ స్తంభాలు,చెట్లు కొమ్మలు తీసేందుకు డి.ఆర్.ఎఫ్ సిబ్బంది పని చేయడం జరిగిందని తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ పనులు వలన విద్యుత్ పునరుద్ధరణ కు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.భారీ వర్షాలకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని మరో 48 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మున్సిపల్ అధికారులు, మాన్సూన్ ఎమర్జెన్సీ టీం, డి.ఆర్.ఎఫ్ టీమ్స్ అందుబాటులో వుండేలా చూసుకోవాలని అధికారులను కోరారు, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎవరు కూడా బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు.చంపాపేట్ డివిజన్ పరిధిలో ఎక్కడైనా సమస్య ఎదురైతే వెంటనే తమకు సమాచారం ఇస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, గూడూరు అవినాష్ రెడ్డి, కోయిలకొండ సందీప్, వేణు గౌడ్, వివిధ కాలనీవాసులు బస్తులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి

## - కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 ప్రధాన రహదారిలో రోడ్లపై ప్రవహిస్తున్న వరద నీటిని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జిఎచ్ఎంసి మాన్ సున్ సిబ్బంది పరిస్థితులను సమీక్షిస్తూ అవసమైన చోట రోడ్లపై నిలిచిన వరద నీటిని క్లియర్ చేయాలని అన్నారు. అస్నా తుఫాన్ ప్రభావం మనకి కూడా ఎక్కువగా ఉంది కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యవసరం అయితే తప్ప ఇంట్లోనుండి బయటకు రావొద్దని కోరారు. అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. రోగాలు ప్రబలకుండా ముఖ్యంగా పిల్లలు పరిశుభ్రమైన నీరు, ఆహారం తీసుకునే విధంగా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియచేసారు. తడిగా ఉన్న కరెంట్ స్తంబాలలో విద్యుత్ ప్రవహించి షాక్ కొట్టే ప్రమాదం ఉంది కాబట్టి వాటికి దూరంగా ఉండాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, కొండారెడ్డి, మీసాల వెంకట్, అంజాద్ ఖాన్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేని వర్షాలు...జలమయమైన దారులు...

## మాన్‌సూన్ బృందాలు క్షేత్రస్థాయిలో పటిష్టంగా పని చేయాలి : జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి



శేరిలింగంపల్లి, మేజర్ న్యూస్ : రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రహదారులు జలమయమయ్యాయి. ఈదురుగాలులతో అక్కడక్కడా చెట్లు నేలకొరిగాయి. రహదారులపైకి భారీగా వరద నీరు చేరటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పలు విభాగాలు మరింత అప్రమత్తమయ్యాయి. కాగా భారీ వర్షాల నేపథ్యంలో శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పలు జోన్ పరిధిలోని లింగంపల్లి ఆర్‌యూబీ, మైహోం మంగళ ఆర్‌యూబీ, నెక్టార్ గార్డెన్ , గచ్చిబౌలి, ఖాజాగూడ సహా పలు ప్రాంతాలలో పర్యటించి వరద నీటి నిల్వ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోన్ వ్యాప్తంగా 15 మాన్ సూన్ బృందాలు వరద నివారణ సహాయక చర్యలలో పాల్గొంటున్నాయన్నారు. కాలనీలు ముంపుకు గురికాకుండా యుద్ధ ప్రాతిపదికన బృందాలు తగు నివారణ చర్యలను చేపట్టాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి సూచించారు. ఆయా విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ట్రాఫిక్‌కు ఏమాత్రం అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. సర్కిల్ స్థాయిలో డీసీలు,ఇంజినీరింగ్, పారిశుద్ధ్య విభాగం అధికారులు అనుక్షణం క్షేత్రస్థాయిలో ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించాలని, నాలాలు డ్రైన్ల వద్ద ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన జాగ్రత్త చర్యలను చేపట్టాలని జోనల్ కమీషనర్ పేర్కొన్నారు. లింగంపల్లి ఆర్‌యూబీ సహా ఇతర సమస్యాత్మక ప్రాంతాలలో శాశ్వత ప్రాతిపదికన వరద ముంపు నివారణ చర్యలు చేపడతామని ఆయన స్పష్టం చేసారు. జడ్‌సీ వెంట డీసీలు ముకుందారెడ్డి, మోహన్‌రెడ్డి, ఎస్ఈ శంకర్ సహా పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# హిమాయత్ నగర్ లో భారీ వర్షాలకు కూలిన చెట్లు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు హిమాయత్ నగర్ లో చెట్లు కూలాయి. ఆదివారం కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్, సీనియర్ నాయకులు రామన్ గౌడ్ లు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి డివిజన్లో పర్యటించారు. స్ట్రీట్ నెంబర్ 5, 7 మరియు ఆయిల్ సీడ్స్ కాలనీలో చెట్లు పడిపోవడంతో డిఆర్ ఎఫ్ సిబ్బందితో వాటిని తొలగించారు. అనంతరం కార్పొరేటర్ దంపతులు ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల మేరకు ఆయా బస్తీలలో పర్యటించారు. ప్రజలకు తగు జాగ్రత్తలు తెలుపుతూ అత్యవసర సహాయానికి తమను సంప్రదించాలని కోరారు. మ్యాన్ హోల్స్ ,నాలా, ఎలక్ట్రిక్ పోల్స్ తదితరాలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఎం సి మారుతి దివాకర్, మెడికల్ ఆఫీసర్ హేమలత, నాయకులు మహేష్ ,సందీప్, సాయికుమార్, అభిషేక్ ,హితేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశము కోసం ధర్మం కోసం ముందుకు రావాలి

- ఆడపిల్లలపై జరిగే అత్యాచారాలను ఆపాలి
- వినూత్న కథాంశంతో నిర్మిస్తున్న పాన్ ఇండియా మూవీ
- దత్తాత్రేయను కలిసిన చిత్ర యూనిట్ సభ్యులు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: కె.కె. పిక్చర్స్ బ్యానర్ లో కాశెట్టి కుమార్ నిర్మాతగా యం.వి. సతీష్ కుమార్ దర్శకత్వంలో ప్రొడక్షన్ నెం 1 చిత్రం తెలుగు, హిందీ తమిళ్ మలయాళం కన్నడ భాషల్లో పాన్ ఇండియా మూవీగా తెరకెక్కుతుంది. అదివారం హైదరాబాద్ రాజ్ భవన్, గవర్నరు బంగ్లాలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మర్యాదపూర్వకంగా చిత్ర యూనిట్ సభ్యులు కలిసారు. ప్రస్తుత నిర్మాణంలో ఉన్న ఈ చిత్రం విశేషాలు గురించి గౌరవ గవర్నర్ బండారు దత్తాత్రేయ పంచుకున్నారు. సనాతనవైదిక సంప్రదాయం రారున్న రోజుల్లో ఎలా ఉంటుంది? దేశము కోసం ధర్మం కోసం ప్రతి మనిషీ ఎమీ చెయ్యాలీ? ప్రస్తుతము నేటి యువత ధర్మం కోసం ఏమీ చేస్తున్నారు? నేటి ఆడపిల్లలు పై జరిగే అత్యాచారాలను ఎలా ఆపాలి మో.. ఆసక్తికర చిత్ర విశేషాలు దర్శకుడు యం.వీ. సతీష్ కుమార్ తెలియజేశారు. చాలా సంతోషము, మంచి ప్రయత్నం ఆని హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారు చిత్ర యూనిట్ వారికి అభినందనలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత శ్రీ కాశెట్టి కుమార్, దర్శకుడు యం.వీ. సతీష్ కుమార్, నటుడు అంతన్నాగారి రాజేందర్, మిశాల చంద్రయ్య గారు, శిఖ విజయ్ తది తరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తా..

## ఎమ్మెల్సీ కోదండరాం ను సన్మానించిన గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ నేతలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఉద్యోగులు, ప్రభుత్వానికి మధ్య వారిదిగా నిలిచి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ కోదండరాం పేర్కొన్నారు. తన ఎమ్మెల్సీ పదవిని బాధ్యతగా భావించి ఉద్యోగులు, ప్రజలకు అండగా నిలుస్తానని తెలిపారు. గెజిటెడ్ లెక్చరర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ కనక చంద్రం ఆధ్వర్యంలో పలు సమస్యలపై ఆయనకు వినతిపత్రాన్ని సమర్పించారు. తమ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రితో మాట్లాడి తమకండగా నిలవాలని వారంతా కోరారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ కోదండరాం ను శాలువాతో సత్కరించి ,పూల బొకేలను అందించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కనక చంద్రం, ప్రధాన కార్యదర్శి ఆర్ శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ నరసింహ, వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన లెక్చరర్స్ ,మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


# హైడ్రాను జాతీయ మాలమహానాడు స్వాగతిస్తుంది



సైఫాబాద్ /మేజర్ న్యూస్ : హైడ్రాను జాతీయ మాలమహానాడు స్వాగతిస్తున్నదని జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీ కృష్ణ స్వగటించారు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన హైడ్రా సంస్థ చేస్తున్న పనులను ఒక సామాజిక స్పృహ కలిగిన సంస్థగా మాల మహనాడు మద్దతునిస్తున్నదని పబ్బతి శ్రీకృష్ణ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టించి, హైదరాబాద్ నగరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పరిధిలోని వందల సంఖ్యల్లోని ఎకరాల్లోని చెరువులు కుంటలు మాయమయిపోయి వర్షాలొస్తే ప్రజలు ప్రాణాలను అరచేతిలో పట్టుకుని బతికే దుస్తికి కారణమైన భూ బకాసురులనుండి చెరువులను,అలాగే పేద ప్రజలను రక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని కృష్ణ విజ్ఞప్తి చేసారు. కొన్నిచోట్ల మాత్రమే హైడ్రా దాడులు జరిపి మిగిలిన ఆక్రమణలను తొలగించకుండా రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేస్తే మాత్రం రాష్ట్ర ప్రభుత్వం అపకీర్తిని మూటకట్టుకుంటుందని, చెరువులు, కుంటలను ఆక్రమమించిన వారెవరైనా రాజకీయాలకు అతీతంగా, హైడ్రా అధికారుల పని తీరు ఉండాలని కోరుకుంటుంన్నామని ఆయన అన్నారు. తక్కువ ధరకే స్థలాలు వచ్చాయని కొని మోసపోయిన వారికి తగిన రక్షణ కల్పించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరుతున్నామని ఆయన స్పష్టం చేశారు.

## బక్కచిక్కిపోయిన మొఘల్ నాలా పరివాహక ప్రాంతం విస్తరణకై హైడ్రా అధికారులు చొరవ తీసుకోవాలి

### రావుల మాణిక్ ప్రభు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ రింగ్‌రోడ్డులోగల మొఘల్ నాలా బక్కచిక్కిపోవడంతో ప్రతిసారి భారీ వర్షాలు కురిసినప్పుడు,వర్షపునీటి, మురికినీరు గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్ యార్డులోకి ప్రవహించి,నిలిచిపోవడంతో మార్కెట్‌లో కూరగాయల వ్యాపారాల లావాదేవీలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని,రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్‌లో నాలాలు,చెరువు స్థలాల కబ్జాలమీద ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా అధికారులు మొఘల్ కా నాలా పరివాహక ప్రాంతాలపైన తగిన దృష్టిని కేంద్రీకరించాలని గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్ కమీషన్ ఏజంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాణిక్ ప్రభు హైడ్రా అధికారులను కోరారు. ఆదివారం ఆయన ప్రత్యేకంగా "మేజర్‌న్యూస్"తో మాట్లాడుతూ గతంలో మెహిదీపట్నం,భోజగుట్ట, మందులగూడ,నవోదయకాలనీల్లో కురిసిన వర్షపు నీరు,రోడ్లగుండా ప్రవహిస్తూ, మొఘల్ కా నాలాలోకి కలిసేదని,ఈ నాలా నీరు గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్‌నుంచి హీరానగర్,కనకదుర్గా కాలనీగుండా కార్వాన్ రింగ్‌రోడ్డు మొఘల్ కా నాలాగుండా మొఘల్‌నగర్‌నుంచి ప్రవహిస్తూ మూసినదిలో కలిసేదని ఆయన గుర్తు చేశారు. ఏప్పుడైతే మొఘల్ కా నాలా ప్రవహించే మార్గాల్లో ఇళ్ళు,అపార్టుమెంట్లు,భారీ భవనాల నిర్మాణాలు చేపట్టారో, రాను రాను మొఘల్ కా నాలా విస్తీర్ణంకూడ బక్కచిక్కిపోయిందని, దీంతో ఏమాత్రం భారీగా వర్షం కురిస్తేచాలు,ఒక్కసారిగా ఈ వర్షపునీటితోపాటు మురికినీరుసైతంకల్సి లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న వారి ఇళ్ళలోకి వరద నీరు చేరడం,మార్కెట్ యార్డులోకికూడ చేరడంతో వ్యాపార లావాదేవీలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వర్షపునీరు వెళ్ళె మార్గంలోనే,మార్కెట్ యార్డు ప్రహారీ గోడలు నిర్మించడంవల్లకూడ వరదనీరు మార్కెట్‌లోకి చేరుతున్నాయని ఆయన చెప్పారు. హైడ్రా అధికారులు,బక్కచిక్కిపోయి,మాయమైన మొఘల్ కా నాలాను వెలికితీసి,వరదనీటి సమస్యలనుంచి స్థానిక ప్రజలను కాపాడాలని ఆయన హైడ్రా అధికారులను కోరారు.

## ఆర్టిఫిషియల్ పాండ్స్‌లో మట్టి గణపతులను ఒక వైపు, కలర్ గణపతులను మరొక వైపు నిమజ్జనం చేయిద్దాం

- కరిగిన బంక మట్టిని తిరిగి కళాకారులకు అందజేద్దాం - మట్టి కొరతను తీర్చుకుందాం
- అభిప్రాయం వ్యక్తం చేసిన పర్యావరణ ప్రేమికుడు భావన శ్రీనివాస్
- మేయర్ విజయలక్ష్మి, కమీషనర్ ఆమ్రాపాలికి మట్టి గణపతుల అందజేత





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃగణేష్ నిమజ్జనం కొరకు జిహెచ్‌ఎమ్‌సి ఏర్పాటు చేయబోయే ఆర్టిఫిషియల్ పాండ్స్‌లో మట్టి గణపతులను ఒక వైపు, క లర్ గణపతులను మరొక వైపు నిమజ్జనం చేయించాలని, అలా వేరుగా చేయించగా కరిగిన బంక మట్టిని విగ్రహాలు చేసేందుకు జిఎమ్‌ఎమ్‌సి తిరిగి కుమ్మరి కళాకారులకు అందించాలని, అలా చేయడం వలన రాబోయే సంవత్సరాలలో బంక మట్టి కొరతను, చెరువుల అధిక లోతు, చెరువులు పనికి రాకుండా పూడిపోయే సమస్యల నుండి బయట పడవచ్చని జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షుడు, పర్యావరణ ప్రేమికుడు భావన శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన జిహెచ్‌ఎమ్‌సి మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమీషనర్ ఆమ్రాపాలి, ఎలిక్ట్రిసిటి అండ్ లీగల్ అడిషనల్ కమీషనర్ సత్యనారాయణలను కలిసి తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తు వారికి పర్యావరణ మట్టి గణపతి విగ్రహాలను అందజేసి గౌరవించారు. తన సూచనలకు వారు సానుకూలంగా స్పందించారని భావన శ్రీనివాస్ తెలిపారు. ఏటా మట్టి గణపతులకు గణనీయంగా పెరుగుతున్న ఆదరణ దృష్ట్యా భవిష్యత్‌లో ఎదుర్కొన బోయే పెద్ద సమస్యను ముందుగా గుర్తించి ఈ సూచనలను చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు.

## ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, సామ రంగారెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసిన క్రాంతి హిల్స్ కాలనీ నూతన కమిటి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం క్రాంతి హిల్స్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటి సభ్యులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, వనస్థలిపురం కార్పోరేటర్ ఆర్. వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువెళ్లి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కాలనీ నూతన అధ్యక్షులు బద్దం రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కంచర్ల సత్యనారాయణరెడ్డి, కోశాధికారి వి. మనోహర్, ఉపాధ్యక్షులు యం. వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, జాయింట్ సెక్రటరీలు ముస్తాఫ్ అలీ, బి. గాలయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె. రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సిహెచ్ ధనుంజయలను శాలువాలతో సత్కరించి కాలనీ అభివృద్ధికి పూర్తి సహకారం అందించారు.

## మహిళలపై హింసకు వ్యతిరేకంగా పోరు : పీఓడబ్ల్యూ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః మహిళాభ్యుదయ ఉద్యమాల్లో పురుషులనూ భాగస్వామ్యులను చేయాలని ప్రొ. శాంతాసిన్హా(పీఓడబ్ల్యూ ఆహ్వానసంఘం అధ్యక్షురాలు)పేర్కొన్నారు. మహిళపై సాగుతున్న హింసకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ,హక్కులు సాధనకు ముందుకు రావాలని మహిళలకు ఈ సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. ప్రగతిశీల మహిళాసంఘః రాష్ట్రమహాసభలు సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగాయి. రాష్ట్ర అధ్యక్షురాలు జి. ఝాన్సీ ఈ కార్యక్రమాన్ని జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. అందె మంగ,ప్రొ. రమా మేల్కొటే, ప్రొ. మేరీజాన్,అనసూయ,డా. సరిత, ,సీత,జానకి, ,గీత, ,జాతీయ కార్యదర్శి వి. సంధ్య, ,పూనమ్, లక్ష్మీకావేరి,పుష్పలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 'ఏవీఎన్‌రాజు సేవలు గొప్పవి'



తెలంగాణ పౌర గ్రంథాలయ సంచాలకులు ఏవీఎన్ రాజు సేవలు గొప్పవని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నేతలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. సంచాలకులు పదవీవిరమణ సందర్భంగా ఏవీఎన్‌రాజును కల్సి శుభాకాంక్షలు తెలిపారు. ఏవీఎన్ అందించిన సేవలను కీర్తించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్ , విపిన్ .తదితరులు పాల్గొన్నారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## అత్యవసర సేవల కోసం హెల్ప్‌లైన్ నంబర్లు ఇవే

### ప్రజలకు అత్యవసర సేవలో అధికారులు అందుబాటులో..

నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణలో భారీ వర్షాలకు కారణంగా నిజాంపేట మున్సిపల్ కమిషనర్ ఆదివారం కీలక ఆదేశాలను జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజలకు అత్యవసర సేవలను అందించేందుకు అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. వాతావరణ శాఖ రానున్న రెండు రోజుల్లో భారీ వర్ష సూచన ప్రకటించిన నేపథ్యంలో పురపాలక సంఘం ప్రణాళికబద్ధంగా పూర్తిగా సమాయత్తమైందని నిజాంపేట మున్సిపల్ కమిషనర్ ఆదివారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇందులో భాగంగా విలీన గ్రామాల యుక్తంగా సిబ్బంది షిఫ్టులవారీగా కేటాయించడమే కాక ఆ గ్రూపులకు అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్లను ఏర్పాటు చేయడం జరిగింది. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు నోడల్ ఆఫీసర్ గా సూపరింటెండెంట్ ఇంజనీర్ సత్యనారాయణ – 9849902183, నిజాంపేట్ అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్స్ గా డే. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.దసయ్య – 9848920301, డే. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వసంత – 8309458092, ప్రగతి నగర్, అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ గా అసిస్టెంట్ ఇంజనీర్ జీ.ఎం.లక్ష్మినారాయణ – 9573934525, బాచుపల్లి అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ గా అసిస్టెంట్ ఇంజనీర్ పి.ప్రవీణ్ కుమారి – 9491388409లను నియమించారు. మున్సిపల్ కార్యాలయములో 24 గంటలు 3 షిఫ్టుల వారిగా సిబ్బందిని కేటాయించి టోల్ ఫ్రీ నంబర్. 18005997873, ల్యాండ్ లైన్ నెంబర్ 040–29569700 ద్వార ఫిర్యాదులు, ఆర్జీలు స్వీకరించి వెంటనే ఆ సమస్యలను పరిష్కరించేందుకు సమగ్ర చర్యలు చేపట్టబడుచున్నవని తెలిపారు. ముఖ్యంగా అపార్ట్మెంట్లలోని సెల్లార్ ను నివాసయోగ్యముగానైన, ఇతర వాణిజ్యపరమైన అవసరాలకు వినియోగించుట పూర్తిగా నిషిద్ధమని తెలిపారు. అధికారులు తెలిపిన నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపడితే సదరు యజములపై చర్యలు తిసుకునటమే గాక క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు పైన తెలుపబడిన ఫోన్ నెంబర్ల ద్వార ఫిర్యాదులు అందజేయువచ్చని ఈ సందర్భంగా ప్రజలందరికీ తెలియజేశారు.

## మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీతో వైద్యం పరీక్షలు : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మారుతున్న జీవనశైలితో పాటు కొత్త కొత్త ఆరోగ్య సమస్యలు పుట్టుకొస్తున్నాయని, మనిషిని బట్టి చికిత్స మారుతుందని, వైద్య సేవలు రంగంలో ఇప్పుడు రోగ నిర్ధారణ పరీక్షలదే కీలక పాత్ర అయ్యిందని, మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీతో వైద్యం పరీక్షలు జరుగుతున్నాయని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌అన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాజీవ్ గృాఎహకల్పలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ ఎల్ డయాగ్నస్టిక్స్ సెంటర్ ను నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలాజీ నాయక్, నాయకులు కుమార్ రెడ్డి, దశరథ్, ఎస్ ఎల్ డయాగ్నస్టిక్స్ సెంటర్ యజమానులు నిజాముద్దీన్, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




ఆర్ట్ షోః ఆర్ట్ మాగ్నమ్ ఆధ్వర్యంలో 'పాజ్ రిఫ్లెక్స్ ఆర్ట్‌షో' ఆర్ట్ గ్యాలరీలో ప్రారంభమైంది. ఆర్ట్ షోను డా. నీలిమ కోట(టీపీసీసీ, ప్రధానకార్యదర్శి) లాంఛనంగా ప్రారంభించారు. ఈనెల 8వరకు ఈ ప్రదర్శన కావూరి హిల్స్‌లో ఉంటుంది. 4గురు చిత్రకారుల ప్రదర్శనలు ఈ షోలో ఉన్నాయి. ఆర్టిస్టు గీతాభాస్కర్,అన్నపూర్ణ,ధ్రువ్‌పటేల్, రఘు, ముఖ్తార్ అహ్మద్ పాల్గొన్నారు.
**–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

# భారీ వర్షాల మధ్య భవన నిర్మాణ కార్మికులను రక్షించడానికి నారెడ్కో



హైదరాబాద్ మేజర్ న్యూస్ : కొనసాగుతున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం దాన కిషోర్, మరియు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ నుండి. ఎస్ . దేవేందర్ రెడ్డి తెలంగాణకు అత్యవసరంగా సలహా ఇచ్చారు. నిర్మాణ కార్మికుల భద్రతను నిర్ధారించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సభ్యులందరి బిల్డర్లు మరియు డెవలపర్లకు పిలువునిచ్చింది. సంభావ్య వరదలు మరియు నీట మునిగిపోకుండా ఉండటానికి ప్రస్తుతం సెల్లార్లు లేదా లోతట్టు ప్రాంతాలలో ఉన్న లేబర్ క్యాంపులను సురక్షిత ప్రదేశాలకు మార్చవలసిన అవసరాన్ని సంస్థ నొక్కి చెప్పింది. భారీ వర్షాలు గోడ కూలిపోవడం, నేల కోత మరియు కొండచరియలు విరిగిపడడం వంటి నిర్మాణాత్మక ప్రమాదాల సంభావ్యతను పెంచాయి. ముందుజాగ్రత్తగా, కార్మికులను ప్రహరీ గోడలు మరియు తవ్విన ప్రాంతాల అంచుల నుండి దూరంగా తరలించాలి. అదనంగా, ఈ అంతరాయం సమయంలో కార్మికులకు తగిన ఆశ్రయం మరియు ఆహారం వంటి అవసరమైన సామాగ్రి అందించబడేలా బిల్డర్ల అవసరాన్ని తెలంగాణ నొక్కి చెప్పింది. నిర్మాణ కార్మికుల భద్రత చాలా ముఖ్యమైనది, మరియు ఏదైనా సంఘటనలు లేదా గాయాలు సంభవించినట్లయితే, బాధ్యతాయుతమైన విభాగాలు కఠిన చర్యలు తీసుకోవడంతో తీవ్రంగా పరిగణించబడతాయి. తెలంగాణ అన్ని నిర్మాణ స్థలాల నుండి సీనియర్ టీమ్ సభ్యులను కూడా అన్ని సైట్లు సురక్షితంగా ఉన్నాయని నిర్ధారించడానికి ఈ నివారణ చర్యలను వెంటనే సమీక్షించి, అమలు చేయాలని కోరుతోంది. తెలంగాణా ప్రెసిడెంట్ విజయ సాయి మేకా ఈ చర్యల యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు, మా కార్మికుల భద్రత మా మొదటి ప్రాధాన్యత. ఈ మార్గదర్శకాలను పాటించాలని మరియు ఏదైనా సంభావ్య ప్రమాదాలను నివారించడానికి సత్వర చర్యలు తీసుకోవాలని మేము గట్టిగా ప్రోత్సహిస్తున్నాము. లేదా ఈ సవాలు వాతావరణంలో సంఘటనలు. తదుపరి సహాయం కోసం లేదా అత్యవసర సమస్యలను నివేదించడానికి, సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ లేదా వారి సంబంధిత జోనల్ కమిషనర్లను సంప్రదించాలని సూచించారు.

# అక్రమ వసూళ్ళకు ఆల్పడుతున్న బిగ్ టివి రిపోర్టర్ ఫయాజ్ అరెస్ట్

▶▶ రిపోర్టర్ ముసుగులో మామూలు వసూళ్లునెలకు 5 లక్షలు కావాలని డిమాండ్ ▶▶ పేరుకు రిపోర్టర్ చేసేది మామూళ్ల వసూలు

▶▶ బాధితుల ఫిర్యాదుతో బిగ్ టివి రిపోర్టర్, అతని అనుచరుల అరెస్ట్ – రిమాండ్‌కు తరలింపు



కొత్తూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): రిపోర్టర్ ముసుగులో అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి కటకటాల్లోకి పంపిన ఘటన కొత్తూర్ మండలంలో చోటుచేసుకుంది. కొత్తూర్ సి.ఐ నర్సింహ్మారావు తెలిపిన వివరాల ప్రకారం కొత్తూర్ మండలం ఇన్ముల్‌నర్వ గ్రామానికి చెందిన బిగ్ టివి రిపోర్టర్ ఎం.డి ఫయాజ్ అలియాస్ ఫయాజ్ మునవర్ (30) అనే నిందితుడు గతంలో తొలివెలుగు, 4 టివి , రాజ్‌టివి రిపోర్టర్‌గా పనిచేస్తూ జె.పి దర్గాలోని కాంట్రాక్టర్లు, సబ్‌కాంట్రాక్టర్లు, వ్యాపారస్తులు, స్కూళ్ళ యాజమాన్యంతో పాటు పలువురు కంపెనీల యజమానులను బెదిరింపులకు గురిచేస్తూ నెలవారి మామూళ్ళ వసూలు చేసేవాడని తెలిపారు. బాధితుల ద్వారా విషయం తెలుసుకున్న ఆయా ఛానెళ్ళ యాజమాన్యం ఫయాజ్‌ను విధుల్లోనుండి తొలగించడంతో అతనే స్వతహాగా ఓ యూటూబ్ ఛానెల్ పెట్టి ఇన్ముల్‌నర్వ గ్రామానికి చెందిన మీర్జా షౌకత్, సదాక్ అలియాస్ మహ్మద్ సాదిక్, ఎం.డి అర్షద్, ఎం.డి జమీల్‌అన్సారి మరికొందరితో కలిసి వర్గం ఏర్పాటుచేసుకొని ప్రజలు, వ్యాపారస్తులు, కాంట్రాక్టర్‌లు, సబ్‌కాంట్రాక్టర్‌లు, స్కూళ్ళ యాజమాన్యాల నుండి యధావిధిగా నెలవారి మామూళ్ళ వసూళ్ళకు పాల్పడేవాడని సి.ఐ వివరించారు. కాగా ఇటీవల బిగ్ టివి రిపోర్టర్‌గా చేరిన ఫయాజ్ తన పద్ధతి మార్చుకోకుండ యాధావిధిగా అక్రమవసూళ్ళకు పాల్పడేవాడని, జె.పి దర్గా సబ్ కాంట్రాక్టర్‌లు అయిన హబీబ్, సయ్యద్ రఫీక్, నవాజ్, సయ్యద్ మహమూద్, సయ్యద్ అమ్జద్, అమ్జద్‌ల వద్ద 10వేలు, 20వేల రూపాయల వరకు అక్రమ వసూళ్ళు చేసినట్లు సి.ఐ తెలిపారు. అంతేగాకుండ ఏకమొత్తంలో 5 లక్షల రూపాయలు ఫయాజ్ అతని అనుచరులు డిమాండ్ చేయగా సబ్ కాంట్రాక్టర్లు ఒప్పుకోకపోవడంతో ఆగస్టు 30న వారిపై ఫయాజ్ , అతని అనుచరులు కట్టెలు, చెక్కలు, చాకులు, , బజ్జీలు వేయించే జాలితో విచక్షణ రహితంగా కొట్టి గాయపరిచినారని సి.ఐ వివరించారు. ఈ విషయమై బాధితుడు రఫీక్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి పరారీలో ఉన్న నిందితుల కొరకు ప్రత్యేక బృందాలతో గాలిస్తుండగా ఆగస్టు 31న సాయంత్రం 5–20 గంటలకు నిందితులు ఫయాజ్ అలియాస్ యం.డి ఫయాజ్ మునవర్‌తో పాటు మిర్జా షౌకత్, సదాక్ అలియాస్ మొహమ్మద్ సాదిక్, యండి అర్షద్, యం.డి జమిల్‌అన్సారిలను అరెస్ట్‌చేసి ఆదివారం రిమాండ్‌కు తరలించినట్లు సి.ఐ నర్సింహ్మారావు తెలిపారు.

# పొంగిపొర్లుతున్న మెడిగడ్డ– శంకర్‌కొండ కత్వా వాగు

▶▶ ప్రమాదాల నివారణకు రాకపోకలు నిలిపేసిన ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్ ▶▶ అసంపూర్తి వంతెనతో ప్రతి యేటా వర్షాకాలంలో ఇబ్బందులు తప్పడం లేదంటున్న స్థానికులు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): ఆమనగల్లు మండల వ్యాప్తంగా గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో మండల పరిధిలోని మేడిగడ్డ – శంకర్‌కొండ గ్రామపంచాయతిల మధ్య కత్వ వాగు పొంగిపొర్లుతున్నది. ఈ మేరకు ప్రజలు, వాహనదారులు ప్రమాదాల బారినపడకుండ ఆదివారం ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు స్థానిక గిరిజన నాయకులతో కలిసి ఈ రహదారిలో వాగువద్ద బారికేడ్లు ఏర్పాటుచేసి రాకపోకలు నిలిపివేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ వెంకటేష్ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయన్నారు. వరదనీటి ఉధృతి నేపథ్యంలో వాహనదారులు ప్రమాదకర ప్రయాణాలు చేయవద్దని, వరదనీటిలో ప్రజలు చేపల వేటకు వెళ్ళవద్దని సూచించారు. అంతేగాకుండ యువత సోషల్‌మీడియా సెల్ఫీలు, రీల్స్ కొరకు వాగు వద్దకు వెళ్ళొదన్నారు. అదేవిధంగా వ్యవసాయపొలాలకు వెళ్ళే రైతులు, కూలీలు వరదనీటి తో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ మేడిగడ్డ– శంకర్‌కొండ గ్రామపంచాయతిల మధ్య కత్వ వాగుపై వంతెన నిర్మాణం అసంపూర్తిగా ఉండడం మూలంగా ప్రతియేటా వర్షాకాలంలో తమకు ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వంతెన నిర్మాణం పూర్తిచేసేలా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపాలని వారు కోరారు. వాగువద్ద పోలీసులు బారికేడ్లు




ఏర్పాటుచేసిన సమయంలో ఎస్.ఐ వెంకటేష్‌తో పాటు ఏ.ఎస్.ఐ బాల్ రెడ్డి, కానిస్టేబుళ్ళు ప్రవీణ్, ఇబ్రహీం, మల్లేష్, శివకుమార్, గిరిజన సంఘాల నాయకులు విజయ్ రాథోడ్, సురేష్., భాస్కర్, సిద్దు, రాజ్‌కుమార్ తదితరులున్నారు.



# విశ్వహిందూ పరిషత్ ఆత్మీయ సమ్మేళనం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :సరూర్నగర్ కట్ట సమీపంలోని భవాని శంకర్ ఆలయం, విశ్వహిందూ పరిషత్ వివేకానంద జిల్లా వివి నగర్ ప్రఖండ యొక్క ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో వి.వి నగర్ ప్రఖండ అధ్యక్షుడు కళ్ళెం మధుసూదన్ రెడ్డి మరియు ప్రఖండ కార్యదర్శి కీర్తి అనంత చారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిలుకూరి రాంరెడ్డి ,వనపర్తి రమేష్ లు హాజరైనారు. ముఖ్య వక్త గా గణపురం రాజేశ్వర్ రెడ్డి వ్యవహరించగా ప్రాంత సహకార్యదర్శి, ప్రాంత సంస్కార శిక్షణ ప్రముఖ మల్లి ఖార్జున్,మరియు జిల్లా , ప్రఖండ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంషాబాద్ వ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షం పొంగిన ఈసీ వాగు




శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01) : గత రెండు రోజులుగా శంషాబాద్ వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా మండల వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తోంది, దీంతో శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కాముని చెరువు అలుగు పొంగి పొర్లుతూ ప్రవహిస్తుంది. శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కాలనీలు నీటితో ప్రవహిస్తున్నాయి. రోడ్లన్ని బురదతో చిత్తడిగా మారాయి. శంషాబాద్ మండల పరిధిలోని ఎంటేరు వాగు–ఈసీ వాగులు ఉధృతంగా ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈసీ పరివాహాక గ్రామాలైన సుల్తాపల్లి, కేబిదొడ్డి, మల్కారం, కవ్వగూడ, అమ్డాపూర్ గ్రామాల్లోని పంట పొలాలోకి నాలుగు ఫీట్ల మేర నీరు ప్రవహిస్తోంది దీంతో పొలాలో గులాభి, వరి, కూరగాయల పంటలు నీట మనిగాయి. రాబోయే 24 గంటలపాటు వర్షాలు కురుస్థాయని వాతావరణ శాఖ తెలుపడంతో రైతులు జాగ్రతలు తీసుకోవాలని అధికారులు సుచించారు. వర్షాల నేపథ్యంలో పాఠశాలలకు సెలవు ప్రటించడంతో పిల్లలు ఇంటికే పరిమితమయ్యారు. ప్రజలు అవసరమైనే బయటికి వెళ్లాలని అప్రమత్తంగా వుంటాలని అధికారులు సుచించారు.

# వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– బీజేఎంపీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తలారి ప్రేమ్‌కుమార్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01) : ఎడ తె రిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తలారి ప్రేమ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ.. గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అవసరమైతేనే ఇళ్లల్లో నుంచి బయటకు రావాలని పిలుపునిచ్చారు.

# వర్షాల నేపథ్యంలో అవసరమైతేనే బయటకు రావాలి

**– కాంగ్రెస్ నాయకుడు అంకం శ్రీనివాస్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01) : ఎడతె రిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జాగ్రత్త వహించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వీవర్ సెల్ ప్రధాన కార్యదర్శి, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. రోడ్లపై వచ్చే ప్రజలు చాలా జాగ్రత్తలు పాటించాలన్నారు. అవసరమైతేనే బయటకు రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో అత్యవసర సేవలను ఏర్పాటు చేసిందని తెలిపారు.

# వర్షాలతో నగర పరిధిలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూడాలి

## రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): వర్షాల నేపథ్యంలో గ్రేటర్ పరిధిలో ఎలాంటి ప్రాణ,ఆస్తి నష్టం లేకుండా చూడాలని పట్టణాభివృాఎద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ అధికారులకు ఆదేశించారు.భారీ వర్షాల నేపథ్యంలో జిహెచ్ఎంసి హెచ్ఎండిఏ జలమండలి, హైడ్రా అధికారులతో ఆదివారం రాష్ట్ర పట్టణాభివృాఎద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. వర్షాల నేపథ్యంలో , జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ జలమండలి, హైడ్రా అధికారులు ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రేటర్ పరిధిలో ఎలాంటి ప్రాణ,ఆస్తి నష్టం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను, శిధిల, ప్రమాదకర భవనాల్లో ఉంటున్న ప్రజలను గుర్తించి వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, లేక్స్ , నీటి వనరులపై 24★7 నిఘా పెట్టాలని సూచించారు. హిమాయత్ సాగర్, గండిపేట, హుస్సేన్ సాగర్ నీటి మట్టాలను గమనిస్తూ లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. సీనియర్ అధికా రులు, ఉప కమిషనర్ లు, జోనల్ కమిషనర్లు,ఇతర సిబ్బంది క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాల న్నారు. మూసి పరివాహక ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని, నాలాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. ప్రమాద వరద కాలువల ను గుర్తించి హెచ్చరిక బోర్డులు పెట్టాలన్నారు. ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. నాళాలు .అప్రోచ్ నాళాలు వున్న ప్రాంతాలలో లౌడ్ స్పికర్స్ ద్వారా ప్రచారం చేయాలని జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు.త్రాగునీరు కలుషితం కాకుండా జలమండలి అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.హైడ్రా, జిహెచ్ఎంసి,పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో జిహెచ్ఎంసి చేపట్టిన చర్యల గురించి, తీసుకుంటున్న జాగ్రత్తగా గురించి కమిషనర్ ఆమ్రపాలి ప్రిన్సిపల్ సెక్రటరీకి వివరించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు, మన్ సూన్ ఎమర్జెన్సీ బృాఎందాలు క్షేత్రస్థాయిలో ఉన్నారని, అందరూ అప్రమత్తంగా ఉన్నారని, ఎలాంటి నష్టం వాటిల్ల లేదని తెలిపారు.హైడ్రా టీమ్స్ అన్ని అలర్ట్ గా పనిచేస్తున్నాయని, జిహెచ్ఎంసి, హైడ్రా అధికారులు సమన్వయంతో ముందుకు వెళుతున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.ఆయా జోనల్ కమిషనర్లు తమ జోన్లలో వర్ష పరిస్థితులను, తీసుకుంటున్న జాగ్రత్తల గురించి ప్రిన్సిపల్ సెక్రటరీకి వివరించారు. ఈ టెలికాన్ఫరెన్స్లో వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి, జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు, లేక్స్ అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు, జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్ లు, ఇంజనీరింగ్ టీం, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : గిరివర్ధన్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : గణేష్ మండపాల ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా భాగ్యనగర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ గిరివర్ధన్ రెడ్డి సూచించారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ అఫ్ పోలీస్ ఆఫీస్ లో జరిగిన సమావేశంలో కార్పొరేషన్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా భాగ్యనగర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ గిరివర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క మండపం వారు పోలీస్ వారి కి ఇంటిమేషన్ ఇవ్వాలని, పర్మిషన్ అవసరం లేదని తెలియజేశారు. అదేవిదంగా వినాయక చవితి ఏర్పాట్లపై నిజాంపేట్ కార్పొరేషన్ కమిషనర్, కరెంటు డిపార్ట్మెంట్, పోలీస్ వారితో చర్చించి మండపాల ఏర్పాట్లుకు కరెంటు, నిమజ్జనం ఏర్పాట్లకు చెరువుల దగ్గర తగినంత సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. అధిక సంఖ్యలో క్రేన్ లు ఏర్పాటు చేసి, చెరువు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని, తగినంత లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. **భాగ్యనగర్ నూతన ఉత్సవ కమిటీ సభ్యులు ఎన్నిక**..కన్వీనర్ గా కె. వెంకట సుబ్బారావు, కో కన్వినర్ లుగా రచ్చ చక్రధర్, రామ చంద్ర నైల్, జాయింట్ కన్వినర్ లుగా అశోక్, భూపాల్, వినీత్, ట్రెజరర్ గా శేషరావు,



మున్సిపల్ వర్క్ ఇంచార్జిగా ఎం.అశోక్, ఎలక్ట్రిసిటీ ఇంచార్జి గా మురళి, పబ్లిసిటీ ఇంచార్జిగా హనుమాన్ లను నిజాంపేట్ కార్పొరేషన్ భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభ్యులుగా నియమించటం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు, జిల్లా నాయకులు సుబ్బారావు, రచ్చ చక్రధర్, శేషారావు, బీజేపీ నాయకులు ఉదయ్, శివ, సాయి, వినీత్, కౌశిక్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలు, అనాధల సేవలో మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ

## మదర్ ల్యాంప్లో సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ అన్నదానం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకరయ్య ఆధ్వర్యంలో ఆదివారం వనస్థలిపురంలోని మదర్ ల్యాంప్లో మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త చేపూరి శంకరయ్య మాట్లాడుతూ పేదలు, అనాధలను ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వేత్తలు, సామాజిక సేవకులు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే అనేక మంది సమాజ సేవలో ఉన్నారని మంచి సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు తమకు చేతనైనంతలో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా చేపూరి శంకరయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, రాజు, గణేష్, లింగస్వామి, ప్రసాద్, చైతన్య, రాజశేఖర్, మమత తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అర్బన్ ఫారెస్ట్రీ విభాగం అప్రమత్తం

## విరిగిపడ్డ చెట్లను తొలగించమని అధికారులు ఆదేశించిన డైరెక్టర్ ప్రదీప్ కుమార్

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి);నగరంలో విస్తృాఎతంగా కురుస్తున్న వర్షాలకు పార్కులు,రహదాల వెంబడి పెద్ద పెద్ద చెట్లను , కొమ్మలను తొలగించే పనిలో హెచ్ఎండిఏ అర్బన్ ఫారెస్ట్రీ విభాగం నిమగ్నమైంది . కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ఆదేశాల మేరకు నగరంలో ఉన్న అన్ని పార్కులు, రహదారులు , ఔటర్ రింగ్ రోడ్ పైన విరిగి పడిన చెట్ల కొమ్మలను ఎప్పటికప్పుడు తొలగిస్తూన్నారు. కూకట్ పల్లి పటేల్ కుంట పార్కులో విరిగిన చెట్లను అర్బన్ ఫారెస్ట్రీ సిబ్బంది తొలంగించారు . కొత్వాలగూడ ఎకో పార్కు, సంజీవయ్య పార్క్, నెక్లెస్ రోడ్, ట్యాంకుబండ్ పైన విరిగిన కొమ్మలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు ఏర్పడకుండా చేస్తున్నారు .భారీ వర్షల నేపద్యంలో తమ అర్బన్ ఫారెస్ట్రీ సిబ్బంది అప్రమత్తంగా ఉన్నట్లు డైరెక్టర్ ప్రదీప్ కుమార్ శెట్టి తెలిపారు



# కెవిఆర్ వ్యాలిలో పర్యటించిన శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ 26వ వార్డు కెవిఆర్ వ్యాలిలోని శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పర్యటించారు. భారీ వర్షాలు పరిస్థితులపై అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని విభాగాల అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఎలాంటి సమస్య తలెత్తకుండా సిబ్బందిని అందుబాటులో ఉంచుతామన్నారు. నాలాలు డ్రైనేజీలు పొంగితే తమ దృాఎష్టికి తీసుకురావాలని సూచించారు. అధికంగా వరద ఉన్నచోట వాహనదారులు జాగ్రత్త పాటించాలని సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాఘవేందర్ గౌడ్, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి, కమిషనర్ ప్రవీణ్కుమార్రెడ్డి



జవహర్ నగర్, మేజర్న్యూస్ః గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్ తడిసి ముద్దయింది. లొతట్టు ప్రాంతాలు అన్ని వరద నీటితో జలమయమయ్యాయి. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రోడ్లు బురదమయమై చెరువులా తయారయ్యాయి. కార్పోరేషన్లోని చెన్నపూర్ చెరువు నిండి అలుగు పోయడంతో లొతట్టుప్రాంతమైన 8వ డివిజన్లోని కాలనీలలోకి వరద నీరు మొకాళ్లవరకు రావడంతో ఆప్రాంత ప్రజలు భయోందోళనకు గురైనారు. సమాచారం అందుకున్న డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కమిషనర్ ప్రవీణ్ కుమార్రెడ్డిలు లోతట్టు ప్రాంతాలను పరిశీలించి జేసిభి యంత్రంతో వర్శం నీరు వెళ్లేలా చర్యలు చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా కాలనీల్లో తిరుగుతూ ప్రజలు అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

మల్కాజిగిరి
జోన్ ఇన్చార్జ్
కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072